నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

మంగళవారం 19 డిసెంబర్ 2023 | TUESDAY, DECEMBER 19, 2023 | NIZAMABAD | పేజీలు : 8 PAGES


## ఎస్సారెస్పీ నీటి విడుదల

- కాకతీయ కాలువ ద్వారా సరఫరా
- నీటి విడుదలను ప్రారంభించిన జెన్‌కో సీఈ రమేశ్‌బాబు
- యాసంగి సాగు కోసం 60 టీఎంసీలు కేటాయింపు
- ప్రతినీటి చుక్కనూ రైతులు సద్వినియోగం చేసుకోవాలి: అధికారులు

-వివరాలు 8 లో..



కాకతీయ కాలువకు నీటి విడుదలను ప్రారంభిస్తున్నఅధికారులు

# కిరాతకం

నమ్మించి.. వంచించి..



నిందితుడు ప్రశాంత్

## మాక్లూర్‌కు చెందిన ఒకే కుటుంబంలో ఆరుగురి హతం

### స్నేహం ముసుగులో

వచ్చిన మృత్యువును గుర్తించలేని ఓ స్నేహితుడు తనతోపాటు తన కుటుంబాన్ని కోల్పోయాడు. జల్సాల కోసం స్నేహమనే పదానికే కళంకం తెచ్చే విధంగా నమ్మిన మిత్రుడి కుటుంబాన్ని పొట్టన పెట్టుకున్నాడో కిరాతకుడు. ఆస్తి కోసం రెండు వారాల వ్యవధిలోనే ఒక్కొక్కరినీ కిరాతంకంగా చంపేశాడు. చిన్న పిల్లలు, దివ్యాంగురాలు అని చూడకుండా హతమార్చాడు. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు హత్యకు గురయ్యారన్న వార్తతో ఉమ్మడి జిల్లా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. మాక్లూర్‌కు చెందిన ప్రశాంత్.. స్నేహితుడైన ప్రసాద్‌కు రుణం ఇప్పిస్తానని నమ్మబలికి తన పేరుపై రాయించుకొన్న ఒక ఇంటిని అమ్మేశాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రసాద్.. ప్రశాంత్‌ను నిలదీయడంతో ప్రసాద్‌తో పాటు హక్కుదారులు ఎవరూ లేకుండా కుటుంబం మొత్తాన్ని అంతమొందించాలని పథకం పన్నాడు. 15 రోజుల వ్యవధిలోనే ప్రసాద్, రమణి (భార్య),చయిత్ (కుమారుడు) , చైత్ర (కూతురు), ఇద్దరు చెల్లెళ్లు స్వప్న(దివ్యాంగురాలు), స్రవంతిని ప్రశాంత్ హత్య చేశాడు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో ఈ నెల 14న దివ్యాంగురాలైన యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించి కూపీ లాగడంతో అసలు విషయం బయటపడింది. ప్రశాంత్ వ్యవహారంపై లోతుగా విచారిస్తే మరికొన్ని ఉదంతాలు వెలుగు చూసే అవకాశం లేకపోలేదని మాక్లూర్ వాసులు పేర్కొంటున్నారు. ప్రశాంత్‌తో పాటు మరో ముగ్గురు సైతం హత్యల్లో పాల్గొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

నిజామాబాద్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / మాక్లూర్,డిసెంబర్ 18



సోన్ బ్రిడ్జి వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు, క్లూస్ టీం

- ఆర్థిక లావాదేవీల్లో భాగంగా మిత్రుడి కుటుంబాన్నే పొట్టన బెట్టుకున్న వైనం..
- రెండు వారాల్లోనే ఒక్కొక్కరినీ హత్య చేసిన నిందితుడు
- మిస్సింగ్ కేసు కూపీ లాగితే బయటపడిన ఘాతుకం
- జల్సాలకు అలవాటుపడి మోసాలు చేసిన నిందితుడు ప్రశాంత్

-వివరాలు 3, మెయిన్‌లో

## జీవనోపాధి కోల్పోతున్నాం..

- రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి
- ఉమ్మడి జిల్లాలో ఆటోడ్రైవర్ల ఆందోళన
- కామారెడ్డిలో భారీ ర్యాలీ.. కలెక్టర్‌కు వినతిపత్రం

-లోపలి పేజీల్లో..

కామారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ మైదానంలో ఆటో డ్రైవర్ల నిరసన



## నిద్రపోయాడు.. దొరికిపోయాడు

- చోరీకి పాల్పడి గ్రామ శివారులో కునుకు తీసిన దొంగ
- పట్టుకున్న గ్రామస్తులు
- బంగారు ఆభరణాలు స్వాధీనం
- కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం క్యాంపులో ఘటన

మెయిన్‌లో